


# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి



బుధవారం 28 మే 2025 5 పేజీలు

### ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో

# కలెక్టర్‌లు కీలక పాత్ర పోషించాలి

- సీఎం రేవంత్ రెడ్డి
- పేదలకు చుట్టంలా భూ భారతి చట్టం పని చేస్తుంది
- ధాన్యం కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు మీడియాకు అందించాలి
- మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ధరల నియంత్రణ కమిటీ ఏర్పాటు
- జూన్ 3 నుండి జూన్ 20 వరకు అన్ని మండలాలలో రెవెన్యూ సదస్సులు
- నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలి
- ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం





**సూర్య కామారెడ్డి ప్రతినిధి**

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో కలెక్టర్‌లు కీలక పాత్ర పోషించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ వంటి పలు అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి (మిగతా 2లో)

### మురుగు కాలువల్లో యుద్ధప్రాతిపదికన

# పూడిక తొలగింపు పనులు

- క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే
- వర్షపు జలాలు నిలువ ఉండకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లు, ఆయా నివాస ప్రాంతాలలో గల మురుగు కాలువల్లో వర్షపు జలాలు నిలువ ఉండకుండా పూడికతీత పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి స్థాయిలో శుభ్రం చేయించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు కురిసినప్పుడు వర్షపు జలాలతో చెత్తాచెదారం మురుగు కాలువల్లోకి చేరి, పూడిక వల్ల ముందుకు వెళ్లే అవకాశం లేక నగరంలోని పలు ప్రాంతాలు జలమయంగా మారుతునా ్నయని అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నుడా చైర్మన్ కేశ వేణు తదితరులతో కలిసి కలెక్టర్ నగరంలోని పలు సమస్యాత్మక ప్రాంతాలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. ముఖ్య కూడళ్లలో ప్రధాన రహదారులకు (మిగతా 2లో)



### చివరి గింజ వరకు

# పంట కొనుగోలు చేస్తాం..

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య బీబీపేట్**

మండల కేంద్రంతో పాటు తుజాల్పూర్ గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. వరి కోతలు పూర్తవడంతో కొనుగోళ్లు ఈ సారి 15 రోజులకు ముందుగానే పూర్తి అయ్యాయని కేంద్రం ఇంచార్జీ తెలిపారు. బీబీపేట్ మండలంలో ఏర్పాటుచేసిన కేంద్రాలలో (మిగతా 2లో)



### మూడు కోట్ల విలువైన

# ఆల్ఫా జోలం పట్టివేత

- పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

**సూర్య- మోపాల్** 2లో




### నిజాంసాగర్ ప్రాజెక్టు భూముల రక్షణ కోసం

# అఖిలపక్షం ధర్నా

**సూర్య నిజాంసాగర్**

నిజాంసాగర్ ప్రాజెక్టు భూములను రక్షించాలని కోరుతూ మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద అఖిలపక్ష నాయకులు ధర్నా చేశారు. మంగ ళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్య ంలో నిజాంసాగర్ ప్రాజెక్టు భూములను కాపాడాలని కోరుతూ మండల అఖిలపక్ష నాయకులు ధర్నా చేశారు. నిజాంసాగర్ ప్రాజెక్టు భూములను ఇతర నియోజకవర్గాల అవస రాల కోసం కేటా యించవద్దని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం లో అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ నిజాం సాగర్ ప్రాజెక్టు భూములను కాపాడుకునేందు కు పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా పోరాడుదా మని పిలుపునిచ్చారు. ప్రాజెక్టు భూములను ఇతర నియోజక వర్గాలకు కేటాయించకుండా చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. నిజాంసాగర్ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందేందుకు ఈ భూములు ఉపయోగపడతాయి అన్నారు. ఓవైపు నిజాంసాగర్ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ప్రాజెక్టు భూములను ఇతర నియోజకవర్గాలకు తరలించేందుకు చేస్తున్న ప్రయత్నాలను మానుకోవాలన్నారు. అచ్చంపేట శివారులో ప్రాజెక్టుకు (మిగతా 2లో)



# ఒకే దేశం ఒకే ఎన్నిక పై కొన్ని పార్టీలు కావాలని దుష్ప్రచారం చేస్తున్నాయి

## - తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ అశ్విని పాండే

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఒకే దేశం ఒకే ఎన్నిక అంశంపై కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పీజేఆర్ స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. కొందరు మేధావులతో ఈ సమావేశం బిజెపి జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఒకే దేశం ఒకే ఎన్నికపై మేధావులు అభిప్రాయాలు అని అడిగి తెలుసుకోవడం జరిగింది ఒకే దేశం ఒకే ఎన్నికలు జరిగితే ఆర్థికంగా సామాజికంగా అన్ని రకాలుగా దేశానికి ఉపయోగపడుతుందని అతిధులు తమ అభిప్రాయాలు చెప్పడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్లు లాయర్లు రిటైర్డ్ ఉద్యోగస్తులు మీడియా సోషల్ మీడియా వ్యక్తులు తదితరులు పాల్గొనడం జరిగింది . ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఒకే దేశం ఒకే ఎన్నిక తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ అశ్విని పాండే




మాట్లాడుతూ ఒకే దేశము ఒకే ఎన్నికపై కొన్ని పార్టీలు కావాలని దుష్ప్రచారం చేస్తున్నాయని ఈ విషయమై మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ ఆధ్వర్యంలో కమిటీ వేయడం జరిగిందని కమిటీ అధ్యయనం చేసిన తర్వాతనే ఒకే దేశం ఒకే ఎన్నిక మేధావుల అభిప్రాయాల కొరకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు మేధావులు ప్రజల అభిప్రాయాల ప్రజల్లోకి తీసుకొని పార్లమెంటులో ప్రవేశపెట్టడం జరుగుతుందని అన్నారు అయినప్పటికీ ఈ అంశంపై ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కోసం గ్రామ గ్రామాన చర్చ పెట్టాల్సిన అవసరం ఉందని వారన్నారు దేశానికి ఉపయోగపడే ఎలాంటి మార్పులు అయినా చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు ప్రజలపై ఎన్నికల విజయభారం పడకూడదు అని ఎన్నికలకు అభివృద్ధికి ఆటంకం కాకూడదు అని ఇలాంటి చట్టాలు రూపొందిస్తున్నట్టు వివరించారు ఈ కార్యక్రమంలో ఒకే దేశం ఒకే ఎన్నిక జిల్లా ఇన్చార్జ్ లింగారావు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంజిత్ మోహన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి కుంట లక్ష్మారెడ్డి పట్టణ అధ్యక్షులు మోటూరు శ్రీకాంత్ నాయకులు వేణు సంతోష్ లక్ష్మీపతి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.


# స్థానిక సంస్థలలో అత్యధిక స్థానాలను సొంతం చేసుకోవాలి

## - ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి -పార్టీ కోసం కష్టపడ్డ యువతకు ప్రాధాన్యత -ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

## - సమావేశానికి ఎక్కువ మొత్తంలో కార్యకర్తలు హాజరు కాలేదని ఆగ్రహం

**సూర్య - నవీపేట్**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గల రఘుపతి రెడ్డి గార్డెన్ లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నవీపేట్, రెంజల్ మండలాల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశానికి అధిక సంఖ్యలో కార్యకర్తలు రాకపోవడంతో మండల నాయకుల పై ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.
ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్. మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన యువ కార్యకర్తకు తగిన ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. 2017 నుంచి పార్టీ కోసం



కష్టపడుతున్న కార్యకర్తలకు మాత్రమే మండల అధ్యక్ష పదవి వరిస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తెలుసుకెళ్లి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, వార్డు సభ్యుల స్థానాలను అధిక సంఖ్యలో కైవసం చేసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమ పథకాలను ముందుకు తీసుకు వెళుతుందని గత ప్రభుత్వం చేసిన అస్థిరత పాలన వలన జరిగిన నష్టాన్ని సైతం పూడుస్తూ అభివృద్ధి దిశగా వెళుతున్న వైనాన్ని ప్రజల్లోకి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తీసుకువెళ్లి స్థానిక సంస్థల్లో ఘన విజయాన్ని సాధించాలని కోరారు.
కార్యకర్తలందరిని కలుపుకుపోయి సమిష్టిగా కష్టపడి కృషి చేస్తేనే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నవీపేట్, రెంజల్ మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంస్థాగత ఎన్నికల్లో అంకితభావంతో పనిచేసినవారికే గుర్తింపు

**సూర్య బోధన్**

త్వరలో జరగబోయే సంస్థాగత ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంకితభావంతో పనిచేసే నాయకులను గుర్తించి ఎన్నుకోవాలని జిల్లా పరిశీలకులు ఎమ్మెల్సీ బలుమూరి వెంకట్ సూచించారు. మంగళవారం బోధన్ కేంద్రంలో కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. 2018 సంవత్సరం నుండి పార్టీలో ఉన్న వారికి గుర్తింపునిచ్చి గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు పదవులు ఇవ్వాలని అన్నారు. అలాగే ఒకే పదవిలో మూడు సంవత్సరాలు ఉన్న వారిని తొలగించి వారి స్థానంలో కొత్తవారిని నియమించుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి వచ్చిన ఆదేశాల మేరకు ప్రస్తుతం ఎన్నికలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధిష్టానం ఆదేశాల మేరకు వారం రోజుల్లో పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి కావాలని అన్నారు. పార్టీలు ఫిరాయించిన వారికి ప్రస్తుతం అవకాశాలు లేవన్నారు. రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ తాహెర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, సంస్థాగత ఎన్నికలు పూర్తయ్యాక స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని సూచించారు. సమావేశంలో పలు గ్రామాల నుండి వచ్చిన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చురుకైన కార్యకర్తకు అరుద్కైన గౌరవం

**సూర్య బోధన్**



బోధన్ మండలం ఎరాజ్ పల్లి గ్రామవాసి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ చురుకైన నాయకులు, బోధన్ ఏఎంసీ డైరెక్టర్ నడిపి వసంత్ రెడ్డికి అరుద్కైన గౌరవం దక్కింది. మంగళవారం ఆయనను బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఉత్తర్వులను వెలువరించారు. ఈ అవకాశం వరించడానికి సహకారం అందించిన మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను చేరువ చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అందరితో కలిసి ఉంటూ సమిష్టిగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వాగ్దానం చేశారు. పార్టీ బలోపేతానికి ఆయన ఎనలేని కృషి చేసినందుకు గాను అధిష్టానం గుర్తించి మంచి పదవిని ఇచ్చినందుకు బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు శుభాభినందనలు తెలిపారు. హర్షం వ్యక్తం చేశారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని మంచి పదవులు పొంది ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు

**సూర్య- బాన్సువాడ రూరల్**

రైతులకు నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏడిఏ అరుణ హెచ్చరించారు. మంగళవారము బాన్సువాడ పట్టణంలో పలు విత్తనాలు, ఎరువుల దుకాణాలను ఆమె తనిఖీ చేశారు. స్టాక్ రిజిష్టర్లు పరిశీలిం చారు. ఏ ఏ కంపెనీల విత్తనాలను విక్రయిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. రైతులు లైసెన్సు డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేయాలని, ఎవరైనా అనుమతి లేకుండా అమ్మితే సమాచారం ఇవ్వాలన్నారు. నాసిరకమైన విత్తనాలు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేసి కేసులు నమోదు చేస్తామని దుకాణాదారులను హెచ్చరించారు. ఆమె వెంట ఏఓ మిస్బా ఫైజుల్లా, సీఐ రాజేష్ ఉన్నారు.



# విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలి

**సూర్య- బిక్కనూర్**



విద్యార్థులు చదువుతోపాటు క్రీడల లో రాణించాలని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మండలం లోని బాగిర్తి పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఉప సర్పం చ్ గంగయ్య గారి నర్సింలు సూచి ంచారు.
మంగళవారం గ్రామంలో వారం రోజులపాటు నిర్వహించిన బాగిర్తిపల్లి ప్రీమియం లీగ్ క్రికెట్ పోటీలలో విజయం సాధించిన జట్టుకు ట్రోఫీతో పాటు పదిహేను వేల రూపాయల నగదును, రన్నర్ అప్ గా నిలిచిన జట్టుకు 7 వేల 500 రూ పాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులు మాట్లా డుతూ గ్రామీణ ప్రాంతంలో క్రీడాకారు లను ప్రోత్సహించాలని ఉద్దేశంతో తన సొంత డబ్బులతో క్రికెట్ పోటీలను నిర్వహించిన గంగయ్యగారి నరసింహులుకు కృతజ్ఞతలు తెలిపారు

# ముదిరాజ్ గ్రామధ్యక్షుడిగా నిజ్జన నరేష్

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామ ముదిరాజ్ అధ్యక్షుడిగా నిజ్జన నరేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మంగళవారం పెద్దమ్మ మందిరం ప్రాంతంలో ముదిరాజ్ సంఘ సమావేశం నిర్వహించారు.ఇట్టి సమావేశంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షుడిగా బండ మహేష్, ప్రధాన కార్యదర్శిగా బాసు మొగులయ్య, సంయుక్త కార్యదర్శిగా బాసు దుర్గయ్య, కోశాధికారిగా తలారి నాగరాజు,జాయింట్ కోశాధికారిగా నీల నవీన్,సలహాదారులుగా చింతకుంట రాజు,తలారి శ్రీను,తలారి యాదగిరి, మహంకాళి బిక్షపతి,బాసు సాయిలు,నిజ్జన గోపాల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ముదిరాజ్ పెద్దలు,కులస్తులు పాల్గొన్నారు.

# రాబోయే పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

**సూర్య రెంజల్**

రాబోయే బక్రీద్ పండుగను ప్రశాం తంగా జరుపుకో వాలని తహసిల్దార్ శ్రవణ్ కుమార్, ఎస్సై చంద్రమోహన్ లు సూచించారు. రెంజల్ మండలంలోని సాటపూర్ రైతు



వేదికలో మంగళవారం శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.... బక్రీద్ పండుగను ప్రశాంతమైన వాతావర ణంలో జరుపుకోవాలని అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా గోవులను వధించవద్దని, గోవులను సంతలో కూడా విక్రయిస్తే కొనుగోలు చేయవద్దని, వధించిన, కొనుగోలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు చేయడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు వెళ్ళవద్దని సూచించారు. ఈ సమావేశంలో పశువైద్యాధికారులు, పంచాయతీ కార్యదర్శులు మహబూబ్ అలి, రాజేంద్రావు, సాయిలు, రాఘవేందర్ గౌడ్,, వ్యాపారస్తులు, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# జీవితంపై విరక్తి చెంది మహిళా ఆత్మహత్య

**సూర్య /సదాశివనగర్**



జీవితంపై విరక్తి చెందిన ఓ మహిళ గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సదాశివనగర్ మండల ంలో జరిగింది . ఎస్సై రంజిత్ తెలిపిన వివరాల ప్రకారం సదశివనగర్ మండలం మార్కల్ గ్రామనికి చెందిన సింపల్లి సాయవ్వ (42) గత 5 సవత్సరాల క్రితం నడుముకు దెబ్బ తగిలి ఆపరేషన్ అయినందున ఆరోగ్యం క్షిణించినది. నెల రోజుల క్రీ తము ద్విచక్ర వాహనం పై నుండి పడి చేయి విరిగి మంచానికే పరిమితమైంది . ఈ క్రమంలో రోజు రోజు కు ఆరోగ్యం క్షీణిస్తోందని మనస్తాపం చెందింది. దీంతో చేయడం ఏమి పని చేయలేక పోతున్నాననే బాధతో జీవితం పై విరక్తి చెంది ఈనెల 24 నాడు తెల్లవారుజామున 3 గంటల సమయంలో స్వంత ఇంటిలో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన భర్త మల్లయ్య ఆటో లో కామారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించి , అక్కడి నుండి ఎల్లారెడ్డిపేట్ అశ్విని ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడినుండి మెరుగైన చికిత్స కోసం 25 వ తేదీ నాడు నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం అర్ధరాత్రి చనిపోయిందన్నారు. భర్త మల్లయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# ప్రపంచానికి ఆదర్శంగా భారతదేశం కుటుంబాలే భారతదేశానికి పట్టుకొమ్మలు

**- రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

సామాజిక సమరసత వేదిక కామారెడ్డి ఆధ్వర్యంలో లోక మాత అహల్య బాయి హెూల్కర్ త్రీ శతాబ్ది జయంతి ముగింపు ఉత్సవాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కామారెడ్డి పట్టణంలోని స్థానిక దేవీ విహార్ లో ఘనంగా నిర్వహించడం జరిగినది.కార్యక్రమంలో ముఖ్య అతిథి వక్తగా విచ్చేసిన అప్పాల ప్రసాద్ అఖిల భారత సమరసత కళాప్రముఖ్, సమరసత రాష్ట్ర కన్వీనర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ కుటుంబాలు కనపడవు ఒక్క మన భారత దేశంలో తప్ప. కుటుంబాలే దేశానికి పట్టు కొమ్మలు ఈ దేశం మన కుటుంబం.



మనమందరం సమరసత సోదరభావం తో జీవించాలన్నారు. మూడు వందల సంవత్సరాల క్రితం మహిళ సాధికారత కోసం పని చేసిన లోక మాత అహల్య బాయి హెూల్కర్ నీ ఆదర్శంగా తీసుకొని మహిళలు అందరూ అన్ని రంగాలలో రాణించాలి కుటుంబంలో స్త్రీ సమర్థురాలుగా ఉంటే కుటుంబంలోని వారందరూ సమర్థులుగా తయారు చేసే గొప్ప శక్తి వంతులన్నారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు, మహిళలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక విభాగ్ సహ సంయోజక్ బాల్ రాజ్ గౌడ్, జిల్లా అధ్యక్షులు అమృత రాజేందర్, గౌరవ అధ్యక్షులు తుమ్మ రామ్ చంద్రం, మహిళా కన్వీనర్ అమృత రవళి, సహ కన్వీనర్ వజీర్ సుష్మా, క్రిష్ణమూర్తి, బాలకృష్ణ, రాజేంద్ర ప్రసాద్, నాగభూషణం, రవీందర్ నాయక్, బాలయ్య, గుజ్జల నాగరాజు, విద్యార్థులు, మహిళలు కుటుంబాలు పాల్గొన్నారు.

## విత్తన దుఖాణాల్లో టాస్క్ ఫోర్స్ అధికారుల తనిఖీలు

**సూర్య - మోపాల్,**



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని పలు విత్తన దుకాణాల్లో మంగళ వారం టాస్క్ ఫోర్స్ అధికారులు విత్తనాల నాణ్యత, కల్తీ, విత్తనాల నివారణకై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వ్యవసాయ శాఖ, సిడ్స్ సర్టిఫికెషన్, పోలీస్ శాఖ సంయుక్తంగా తనిఖీలు చేసి స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కలు, విత్తన ప్యాకెట్లు లాట్ నంబర్స్ సార్టిఫికేషన్, వాలిడిటీ తేది తదితర వివరాలను పరశీలించారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలనే ఉద్దేశంతో ఈ తనిఖీలు చేపట్టగా, లాభా పేక్షతో కల్తీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు లైసెన్స్ పొందిన అదికృత డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని సూశించారు. డీలర్లు రైతులకు విత్తనాల కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లు రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. రైతులు విత్తన రసీద్ బిల్లులు పంట కాలం పూర్తి అయ్యేవరకు భద్ర పర్చుకోవాలని సూసించారు. ఈ సందర్భంగా ఏడీఏ ఎంఏ అలీమ్ హైమద్, మండల వ్యవసాయ అధికారి మహేందర్ రెడ్డి, సీడ్ సర్టిఫికేషన్ ఆఫీసర్ నగేష్, ఏఎస్ఐ లాయక్ అలీ, పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, ఏఇవో చక్రపాణి పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లకు వెల్డింగ్ చేయించాలి ఎస్సై

**సూర్య నిజాంసాగర్**



రైతులు పొలాల వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లకు వెల్డింగ్ చేయించు కోవాలని నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ అన్నారు మండలం లోని గ్రామాల్లో తరచుగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ల దొంగతనాలు జరుగుతున్నందున దొంగతనాల నివారణ కోసం దొంగలు ట్రాన్స్ఫార్మర్లు ఓపెన్ చేయకుండా వెల్డింగ్ చేయించాలన్నారు. మంగళవారం ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ సిబ్బందితో కలిసి అచ్చంపేట్ శివారులో రోడ్డు పక్కన ఉన్న ఒక ట్రాన్స్ఫార్మర్నుకు దొంగలు ఓపెన్ చేయడానికి వీలు లేకుండా వెల్డింగ్ చేయించారు.అన్ని గ్రామాల రైతులు తమ పొలాల్లో ఉన్న ట్రాన్స్ఫార్మర్ లకు విద్యుత్ సిబ్బంది సహకారంతో తో వెల్డింగ్ చేయించుకోవాలన్నారు. వెల్డింగ్ చేయడం వల్ల ట్రాన్స్ఫార్మర్ దొంగతనాలు అరికట్టవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ శీను, లైన్ మెన్ షేరు, లతోపాటు విద్యుత్ సిబ్బంది ఉన్నారు.

## కార్ ఢీ కొని వృద్ధురాలు మృతి

**సూర్య మాక్లూర్**

కార్ ఢీ కొని వృద్ధురాలు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం మండలంలోని అమ్రాద్ గ్రామానికి చెందిన మంగళారం జీవమ్మ (78) సంవత్సరాల వయస్సు మంగళవారం ఉదయం ఇంటి ముందర గల సీసీ రోడ్డుపై తన రెండు చేతుల సహాయం తో దెక్కుంటూ రోడ్డు దాటుతుండగా అదే సమయంలో అటుగా వెళ్తున్న కార్ డ్రైవర్ ఆమెను చూసుకోకుండ ఆమెకు టాక్కరు ఇవ్వగా తీవ్ర గాయాలపాలైన వృద్ధురాలు చనిపోగా మృతురాలి మనవడు ప్రవీణ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## నిజామాబాద్ వెల్నెస్ సెంటర్లో మందుల్లేవ్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**




నగరంలోని వెల్నెస్ సెంటర్లో గత మూడు నెలలుగా నెలకొన్న కీలక ఔషధాల కొరత ప్రజలను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టుతోంది. ముఖ్యం గా బీపీ, షుగర్ వంటి అత్యవసర మందులు అందుబాటులో లేకపోవ డంతో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, పాత్రికేయులు వారి కుటుంబ సభ్యులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యపై సెంటర్లోని సూపరింటెండెంట్ను ప్రశ్నించగా, "పైన చెప్పాం సార్... మేమేం చేయలేం" అంటూ బాధ్యతారాహిత్యంగా సమాధానం ఇచ్చినట్లు బాధితులు తెలిపారు.తొలుత తాత్కాలికంగా భావించిన మందుల కొరత నెలలుగా కొనసాగుతుండటంతో, ఎవరిని సంప్రదించాలో కూడా అర్థం కాని స్థితి నెలకొంది. "మందుల కోసం ప్రతిసారీ ఖర్చు చేసుకొని బయట కొనాల్సి వస్తోంది. చాలామందికి అది సాధ్యపడడం లేదు," అని ఒక రిటైర్డ్ ఉద్యోగి వాపోయారు.ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకొని, అవసరమైన అన్ని మెడిసిన్లు తక్షణమే అందుబాటులోకి తెచ్చేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## ఫర్టిలైజర్, పెస్టిసైడ్ డీలర్లు అప్రమత్తంగా ఉండాలి.

**సూర్య- నవీపేట్:**



ఫర్టిలైజర్, సీడ్ అండ్ పెస్టిసైడ్స్ డీలర్లు అప్రమ త్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ అన్నారు. మంగళ వారం జన్నెపల్లి రైతు వేదికలో మండలంలో గల ఫర్టిలైజర్, పెస్టిసైడ్ డీలర్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో డీలర్లు వానకాలం సాగుకు సంబంధించిన పెస్టిసైడ్, విత్తన, ఫర్టిలైజర్ అనే అంశాలపై జాగ్రత్తగా ఉండి సరిచూసుకోవాల్సిందిగా తెలిపారు. లైసెన్సు కాల పరిమితి, సెల్ పాయింట్ల యొక్క ఇంటి నెంబర్లు, ప్రతి విత్తనానికి సంబంధించి ఇన్వాయిస్ కాపీ, ప్రిన్సిపల్ సర్టిఫికెట్, విత్తనానికి సంబంధించి స్టాక్ బోర్డు స్టాక్ వివరాలు, విత్తన ధరలు తెలిపే పట్టిక ఫిజికల్ స్టాక్ మరియు స్టాక్ రిజిస్టర్ లోని స్టాక్ వివరాలు ఒకే విధంగా ఉండాలని తెలిపారు. ప్రతి రైతుకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలి బిల్లునందు తప్పనిసరిగా రైతు పేరు, లాట్ నెంబరు, డీలర్ సంతకము, రైతు సంతకం, విత్తనం యొక్క పూర్తి వివరాలు, తయారీ ముగింపు తేదీలను రాసిన తర్వాత మాత్రమే బిల్లును ఇవ్వాలని అన్నారు. అన్ని లైసెన్సులకు సంబంధించిన రిజిస్టర్ లను విధిగా మెయింటైన్ చేయాలి, తప్పనిసరిగా మండల వ్యవసాయ అధికారి సంతకం చేయించాలి. కాలం చెల్లిన విత్తనాలు, పురుగుల మందులు, ఎరువులను అమ్మ రాదని ఒకవేళ ఉన్నట్లయితే నాట్ ఫర్ సేల్ అని రాసి పక్కన పెట్టాలని తెలిపారు. ఎట్టి పరిస్థితులలో లూజ్ సీడ్ అమ్మరాదని, ఎప్పటికప్పుడు వచ్చిన స్టాక్ ను స్టాక్ రిజిస్టర్ లో ఎంట్రీ చేయాలని, అన్ని లైసెన్సులను కనబడే విధంగా ఉంచాలని డీలర్లకు తెలిపారు. ఇట్టి విషయాలలో నిర్లక్ష్యం వహిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి


**సూర్య- బాన్సువాడరూరల్.**



సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని షీటీం సభ్యులు సూచించా రు. బాన్సువాడ ప్రయాణ ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆడపిల్లలు, మహిళలపై వేధింపులు, సైబర్ బ్లాక్మెయిలింగ్ వంటి నేరాలను ఎలా నివారించాలనే అంశాలపై వివరించారు. సైబర్ నేరగాల్లో ఉచ్చులో పడితే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేయాలని సూచించారు. అత్యవసర సమయంలో 100 డయల్ చేసి ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షీటీం సభ్యులు, పోలీసు కళాజాత బృందం సభ్యుడు ప్రభాకర్ పాల్గొన్నారు.

## భవన నిర్మాణానికి హామీ ఇచ్చిన ఎంపీ

**సూర్య- నవీపేట్:**



నాళేశ్వర్ గ్రామానికి చెందిన గాయత్రి విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు మంగళవారం బిజెపి మండల అధ్యక్షుడు ద్యాగ సరిన్ ఆధ్వర్యంలో ఎంపీ ధర్మపురి అరవింద్ ఆఫీసులో కలసి సంఘం భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయమని కోరగా ఎంపీ అరవింద్ సానుకూలంగా స్పందించి 5 లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అడిగిన వెంటనే స్పందించి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చిన ధర్మపురి అరవింద్ కు సహకరించిన మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలి

**సూర్య- నవీపేట్**

అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని స్థలం లేని వారికి ఇంటి స్థలాలను కేటాయించాలని సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. మండలంలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు తో పాటు స్థలం లేని వారికి ఇండ్ల స్థలాలను కేటాయించాలని సిపిఎం మండల కార్యదర్శి నాయక్ వాడి శ్రీనివాస్ అన్నారు. ఆయన మాట్లాడుతూ రఘుపతి రెడ్డి గార్డెన్లో కార్యకర్తల సమావేశానికి హాజరైన స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని కలిసి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లతోపాటు స్థలం లేని వారికి ఇండ్ల స్థలాలను కేటాయించాలని వినతిపత్రం ఇవ్వగా ఆయన సానుకూ లంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ సింగ్ మేకల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్ర శివారులో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మెదక్ జిల్లా రామయంపేట్ పట్టణానికి చెందిన మొహమ్మద్ అన్వర్ (46) అనే వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అన్వర్ గత కొంతకాలంగా మండల కేంద్రంలో సైకిల్ రిపేరింగ్ షాపులో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో పని ముగించుకొని సైకిల్ పై పట్టణ శివారులోని వేద వెంచర్ లో ఉంటు న్న తన సోదరుడు ఫాజిల్ అహ్మద్ ఇంటికి వెళుతుండగా గుర్తుతెలియని లారీ ఢీకొనడంతో అతనికి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం జిఎంఆర్ అంబులెన్స్ లో కామారెడ్డి ఆస్పత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

**డిప్యూటీ డిఎంహెచ్ఓ**

**సూర్య- నవీపేట్**



ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అంజన అన్నారు. మంగళవారం మండల కేంద్రం లో గల ప్రభుత్వ ఆసుపత్రిని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అంజన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒపి, అటెండెన్స్ రిజిస్టర్ లను తనిఖీ చేసి విధులకు సమయానికి హాజరుకావాలని ఆదేశించారు. ఇన్ వార్డ్, ఔట్ వార్డ్ తో పాటు ఇన్ వార్డ్, డెలివరీ, ఒపి పేషంట్లను పరిశీ లించారు. అనంతరం ఇన్ వార్డ్ పేషెంట్లకు అందించే ఆహారాన్ని పరిశీ లించి నాణ్యమైన ఆహారాన్ని, సమయానికి అందించాలని, డెలివరీ, ఓపి పేషెంట్లు పెరిగే విధంగా చూడాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు జిల్లా అధికారులకు తెలియజేయాలని అన్నారు. ఆమెతో పాటు డాక్టర్ ప్రవళిక, డెంటల్ డాక్టర్ శశిధర్, రత్నకుమారి, కిషన్ తదితరులు ఉన్నారు.

# పాఠశాలలో ప్రారంభానికి ముందే యూనిఫాం లు సిద్ధంగా ఉంచాలి

**సూర్య/దోమకొండ**

పాఠశాలలో ప్రారంభానికి ముందే యూనిఫాం లు సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం దోమకొండ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న యూనిఫాం కుట్టు కేంద్రాన్నీ కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే విద్యార్థులకు పంపిణీ చేసే యూనిఫాం లను సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో 72,081 యూనిఫాం లకు గాను, 34428 మంది మగపిల్లలు, 37653 మంది ఆడపిల్లలకు యూనిఫాం పంపిణీ చేయవలసి ఉందని తెలిపారు. ఇప్పటి వరకు సిద్ధం చేసిన వివరాలు, విద్యార్థుల కొలతలు, కుట్టు విధానం, కటింగ్ విధానాన్ని



కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో 183 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు 3.20 కోట్ల రూపాయలు బెనిఫిట్ పొందడం జరిగిందని తెలిపారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణం.పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలోని బోర్వెల్ రేచర్జి స్ట్రక్చర్స్ ను కలెక్టర్ పరిశీలించారు. మండలంలో కేటాయించిన రేచర్జి స్ట్రక్చర్స్ లను త్వరగా నిర్మించాలని, రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను కలెక్టర్ పరిశీలించారు. మహిళా సంఘాల సభ్యులు వ్యాపార రంగంలో రాణించి ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, మండల ప్రత్యేక అధికారిణి, జిల్లా ఉద్యాన అధికారిణి జ్యోతి, డిపిఎం రమేష్, తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క నిర్మల్ జిల్లా పర్యటన నేపథ్యంలో తమ పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ తో మంత్రిని అడ్డుకుంటారని ముందస్తు సమాచారం మేరకు పోలీసులు బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులను మంగళవారం ముందస్తుగా అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో మండలంలోని సిద్ధి రామేశ్వర్ నగర్ గ్రామ మాజీ సర్పంచ్ జనగామ శ్రీనివాస్, గుర్జాకుంట మాజీ సర్పంచ్ కందడి మనోహర భర్త కందడి రమేష్ రెడ్డి, పెద్ద మల్లారెడ్డి మాజీ సర్పంచ్ లక్ష్మి భర్త సత్తూరి రాజలింగంలను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు రావలసిన పెండింగ్ బిల్లులను ఇటీవల చెల్లిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన ఇప్పటివరకు బిల్లులు రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

**- ఎంపీఓ మలహరి**

**సూర్య/లింగంపేట్**



ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎంపీఓ మలహరి సూచించారు.మంగళవారం లింగంపేట్ మండలంలోని నల్లమడుగు గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను,పారిశుద్య పనులను,కంపోస్ట్ షెడ్డు ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్య పనులు పేరుకపోకుండా ఎప్పటి కప్పుడు శుభ్రం చేయించా లన్నారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరై ప్రారంభించుకొని లబ్ధిదారులకు తొందరగా మార్కౌట్ ఇచ్చి పనులు ప్రారంభించేల చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి సావిత్రి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఉన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**సూర్య ఇందూర్**

కలియుగ ప్రత్యక్ష దైవం అయినా తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి ని ఇందూర్ లిఅర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ కుటుంబ సమేతంగా దర్శించుకోవడం జరిగింది.ఎమ్మెల్యే వివాహవార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తిరుమలలో శ్రీవారి కళ్యాణం జరిపించి వేద పండితుల చేతులమీదుగా ఆశీర్వచనం తీసుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వెంకటేశ్వర స్వామి వారి ఆశీర్వాదంతో ఇందూర్ నియోజకవర్గం ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ముఖ్యంగా రైతులకు సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని కోరుకున్నట్లు తెలిపారు.



## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**సూర్య /కామారెడ్డి ప్రతినిధి**



రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 2 న జరుగనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక ఇందిరాగాంధీ ఆడిటోరియం లో నిర్వహించాలని, జిల్లాలో ప్రభుత్వ శాఖలు చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్య అతిథి సందేశం సిద్ధం చేయాలని తెలిపారు. అమరవీరుల స్థూపం ను శుభ్రపరచి ముస్తాబు చేయాలని తెలిపారు. డయాస్, టెంట్లు, విద్యుత్, కుర్చీలు, మైక్ తదితర ఏర్పాట్లు చేయాలని అన్నారు. మున్సిపల్ శాఖ ద్వారా శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రభుత్వ శాఖల ద్వారా చేపట్టే సంక్షేమ శాఖల అబివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ముఖ్య అతిథి సందేశం తయారు చేయడానికి శాఖల నుండి నోట్స్ సి.పి. ఒ. కు పంపించాలని , విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, వివిధ శాఖల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు తెలిపే విధంగా శకటాల ప్రదర్శన, స్టాల్ ల ఏర్పాటు చేయాలని తెలిపారు. ముఖ్యులు, ప్రముఖులు, ఆడియన్స్, మీడియా ప్రతినిధులకు సీటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. వివిధ సంక్షేమ శాఖల ద్వారా లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, చందర్, ఆర్డీఓ వీణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ కాలభైరవ స్వామి సన్నిధిలో మాజీ మంత్రి హరీష్ రావు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోనిరామారెడ్డి మండల కేంద్రంలోని శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో వైశాఖమాసం చివరి మంగళవారం సందర్భంగా మాజీ మంత్రి ప్రస్తుత సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి రాగానే ఆలయ పూజారులు ఈవో ప్రభు హరీష్ రావు గారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో , రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతున్ని కోరుకున్నట్లు తెలిపారు. ఆయన ఈరోజు ఉండే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఉదయం ఐదున్నర గంటలకు ఆలయానికి చేరుకొని, ఆరు గంటలకు పూజ ప్రారంభించి, 45 నిమిషాలలో పూజ ముగించుకుని హైదరాబాద్ కి తిరుగు ప్రయాణ మయ్యారు.ఈ కార్యక్రమంలో సదాశివ నగర్ మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు , మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి , గాంధారీ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్యం రావు , గాంధారీ టిఆర్ఎస్ అధ్యక్షులు శివాజీ రావు , ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సతీష్ గుప్తా , మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్ , బీసీ నాయకుడు సాయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి నితిన్ గడ్కరి జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ జన్మదిన సందర్భంగా నాగ్ పూర్ లోని వారి స్వగృహంలో వారిని కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసిన కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అనంతరం ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి ఈ సందర్భంగా వారికి, తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అనంతరం కేంద్రమంత్రి మాట్లాడుతూ తన పుట్టినరోజుకు తెలంగాణ నుండి కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే వచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంటా కామారెడ్డి నియోజకవర్గ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీని సీఎం అమలు చేయాలి

**- ఉడుతగంగాధర్ గుప్తా.**

**సూర్య- బాన్సువాడ.**



ఉద్యమకారులకు 250 గజాల స్థలాన్ని అందజేస్తామని ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ఇప్పటివరకు నెరవేర్చలేదని మలి ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఉడుత గంగాధర గుప్తా అన్నారు. మలిదశ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షునిగా గంగాధర్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం సాయంత్రం పట్టణంలో ఫోరం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉద్యమకారుల సమస్యలు నెరవేర్చకపోతే మళ్లీ ఉద్యమం చేయాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేశాయ్, గంజివార్ చందు, సాయిబాబా, మాజీద్, కాల్వ శ్యామ్, భాస్కర్ గౌడ్, కృష్ణ, సాయికుమార్, భీమ్ సింగ్, బసంత్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ ని శుభ్రపరచి చెత్తని మరిచారు.

**సూర్య,బీర్కూర్**



ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామపంచాయతీల సిబ్బంది ఇష్టా రీతిన వ్యవహరిస్తున్నారు. గ్రామానికి మొదట నాయకుడు సర్పంచులు అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో మండలాలకు మరియు గ్రామాలకు ప్రత్యేక అధికారులు నియమించడం జరిగింది. ఈ ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ వారానికి ఒకరోజు కూడా గ్రామ సందర్శన లేకపోవడముతో పారిశుధ్యం గ్రామాలలో పడకేసింది. బీర్కూరు మండలంలో కాలనీలో డ్రైనేజీలు శుభ్రపరిచి దాంట్లో నుండి తీసిన చెత్తను పక్కనే రహదారిపై వేసి చేతులు దులుపుకున్నారు. వారం రోజుల క్రితం డ్రైనేజీ శుభ్రపరచినప్పటికీ చెత్తని తొలగించడంలో గ్రామపంచాయతీ సిబ్బంది పట్టించుకోకపోవడం వారి పనితనానికి కళ్లకు కట్టినట్టు కనబడుతుంది. డ్రైనేజీ లో నుండి తీసిన చెత్తను తొలగించకపోవడంతో గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలకి అదే చెత్త మళ్లీ డ్రైనేజీలో నిండి రాదారిపై మురుగునీరు ప్రవహిస్తుంది. ఈ రహదారిపై నుండే రోజు మండల పరిషత్ సిబ్బంది గానీ ఇతర శాఖల సిబ్బంది గానీ వెళుతున్న ఏ ఒక్కరు కూడా పట్టించుకునే దాఖలాలు లేవు. దయచేసి డ్రైనేజీల నుండి తీసిన చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ లో పారబోయాలను కాలనీవాసులు కోరుతున్నారు.

## వ్యక్తి అదృశ్యం

**సూర్య మాక్లూర్**



మండలంలోని చిక్లీ గ్రామానికి చెందిన ర్యాపని గంగారాం (43) అనే వ్యక్తి అదృశ్యమైన ఘటన చోటుచేసు కుంది.స్థానికుల కథనం ప్రకారం గంగారాం 20 క్రితం పనికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్ళగా తిరిగా ఇంటికి రాలేదు.బందువుల ఇండ్లలో వెతికిన ఆచూకీ లభ్యం కాలేదు.ఈ విషయమై మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ వివరణ కోరగా తమకు ఎలాంటి పిర్యాదు రాలేదని చెప్పారు.